



నేను ఫైనలియరు బి. ఎ. చదువుతూన్న రోజులవి. కాలేజీ చదువు పూర్తికాకముందే, మా వాళ్ళు నా వివాహం జరిపించేశారు. అప్పటికి నా పెళ్ళయి ఆరునెలలయివుంటుంది. చదివిన చదువు సాంతం పూర్తిచెయ్యాలని నేను మావాళ్ళ దగ్గర నిలిచిపోయాను. ఉద్యోగరీత్యా వుండటానికి అట్టేకాలం వీలుచిక్కక ఆయన వెళ్ళిపోయారు. కాని, దైవనిర్ణయాన్న మేమిద్దరం ఒకరి కొకరు దగ్గర స్థలాల్లో వుండడంచేత, తరుచు, వారం చివరి శెలవుల్లోను, కాలేజీ లేని రోజుల్లోను కలుసుకుంటూ వుండేవాళ్ళం.

ఆ రోజు చెప్పిన మాటప్రకారం ఆయన రావలసినరోజు. ప్రొద్దున్న వచ్చే వేళ దాటిపోయింది. సాయంత్రం. వస్తారు కాబోలనుకుని కాలేజీకి ప్రయాణమై వెడుతున్నాను. పుస్తకాలు పట్టుకుని వీధిలో కాలెడుతున్న నాకు, పోస్టుమాన్ 'టెలిగ్రామ్' అందించాడు. అతన్ని చూడగానే పిల్లి శకునం వచ్చినట్లు బాధపడ్డాను. 'ఈయన రారని' యిచ్చారు...అనుకుంటూ



కాగితం పైకి తీశాను...ఆశ్చర్యం...

"మెయిల్లో వస్తున్నాను...అన్నీ తెస్తున్నాను..." అందులో సారాంశం...సంతోషం పట్టలేక "అమ్మా..."అంటూ పొలికేక పెట్టాను. కేక విని ప్రక్కగదిలోంచి అన్నయ్య వచ్చాడు.

"ఏవిటి...బావగారి ఆగమనమా...!" అన్నాడు చేతిలో టెలిగ్రాం చూస్తు. అవునన్నట్టు తలూపాను.

'అదీ సంగతి. అమ్మగారు కోరినవన్నీ తీసుకొస్తున్నారు.' వెక్కిరింపుగా అన్నాడు. 'ఇంకేం...సైనా గాజులు, శాంతినివాసం జాకట్టు, పార్గాన్ చీర.' అన్ని మనిషితో బాటే వస్తున్నా యన్నమాట." అని నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

ఎంతమంచివారు...అడిగిందేతడవుగా కొని తెస్తున్నారు. పాపం...ఎన్నడూ బజారువెంట తిరగని మనిషి నాకోసం ఎన్ని షాపులు గాలించారో.

కాలేజికి లీవు వ్రాసి అన్నయ్య చేతికిచ్చి. కారు తీసుకుని డ్రైవరుకి చెప్పి అమ్మకి చెప్పివద్దామని లోపలికి వచ్చాను. నాకంటెముందుగానే అన్నయ్య వారి రాకను నివేదించాడు కాబోలు త్వరగా తెమలమని అమ్మ ఆర్డరు వేసింది.

మెయిలు రాకకి యింకా అరగంట టైం వుందనగానే గబగబ డ్రెస్సు చేసుకుని, ఆదరా బాదరా, స్టేషనుకి కారులో వచ్చిపడ్డాను. నేనెంత వుత్సాహంతో వచ్చానో, రైలు అంతకంతకు లేటు. వెయిటింగ్ రూంలో కూర్చుని విసుగెత్తిపోయాను. బయటకు వచ్చి తిరుగుదామనుకుంటే, కాలేజీ స్టూడెంట్సు గోలచేస్తారని మనస్సులో బెదురు. అలానే మనస్సు చిక్కబట్టుకుని, దిగాలుపడి కూర్చున్నాను. ఎంతసేపలా గడిపానో, గంటకొట్టేసరికి టక్కున వులిక్కిపడి లేచాను. మెయిలు వచ్చివెళ్ళిపోయింది రావలసిన వారు రాలేదు. నా మనస్సు చివుక్కుమంది.

నేను యివతలకి వచ్చేస్తు గేటుదగ్గర టిక్కెట్టు యివ్వబోయాను. నా పరాజయం గ్రహించాడు కాబోలు టికెట్టు కలక్టరు.

"యివ్వాళ ఫస్టుకదండి" అన్నాడు నలుగురికీ వినబడేటట్లు.

"అయితే ఏమిటి విశేషం" ఉజ్జీవాడివడో అడిగారు.

"ఒట్టిఫస్టు కాదులెండి. ఏప్రిల్ ఫస్టు" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

నాకు ఏడుపు పర్యంతం అయింది. ముఖం దాటుచేసుకుని యింటికొచ్చి దిగులుగా పడుకున్నాను. నన్ను ఫూల్ చెయ్యాలని యిచ్చిన టెలిగ్రాం అన్నమాట. ఆయన వస్తారన్న ఆనందంలో ఆ వేళ విశేష మేమిటో వూహించుకోలేకపోయాను. మనిషికి ప్రతీకారం చెయ్యాలి.

ఆ రాత్రి భోజనాల వేళ మా వాళ్ళంతా నాకుజరిగినపరాభవాన్ని పరామర్శించారు. నాన్నగారయితే అల్లుడి తెలివితేటలకు ఆశ్చర్యపడి అన్నం తినటమే మఱచి పొగిడారు. అమ్మయితే, ఆయనెందుకు రాలేదోనని కారణం వెతుకుతూనే వుంది. కాని వేళాకోళమని నమ్మటం లేదు. వదిన పరే సరి. ముసిముసి నవ్వులు నవ్వడం "పాపం రైలు అందలేదు కాబోలు" అనేది. నాకు మహోగ్రకోపం వచ్చేది. "అవును ఆయన పొట్టివారుగా. రైలు ఎత్తు ఎలాగ అందుతుంది." అనేదాన్ని కోపంగా. తను ఆ కాలంలో అన్నయ్యాని రమ్మని పదేపదే రాసినమాటలు మఱచిపోయింది కాబోలు. యిలాగే ఆరాత్రంతా గడిచింది

అర్ధరాత్రి రెండుగంట లయింది. అంతవరకు కునుకయినాపట్టని నాకు మాగన్నుగా నిద్రవస్తోంది. వీధితలుపు తీసిన చప్పుడయింది. హాల్లోంచి అమ్మా, నాన్నల మాట వినిపిస్తోంది. జవాబుగా ఆయనమాట వినిపిస్తోంది.

"మీ అమ్మాయి కెలా వుంది." ఆయన



## అద్దెయిలు

(మొదటి బహుమతి రు 10)

నా మిత్రుణ్ణి అందరూ మస్తుపరిగా రెడ్డి అంటారు. బి. ఏ పూర్తయ్యాక ఒక పల్లెటూరి హైస్కూల్లో ఉద్యోగము దొరికింది. ఉండేందుకు వసతుగా తోడి టీచర్లతో ఒక ఇల్లు చూడడానికి పోయినారు ప్యారీలు. రెండుగదులు, ముందు వంట, పెరటి వసతి, ఎదురుగా వీధిలో భావి. నాగిలో ఒక నీరు యింటి యాజమానిని "ఎంతండీ" అని అడిగినారు

ఇరవై రూపాయాలని జవాబు

వెంటనే రెడ్డి 'మేము కొనడానికి కొద యిల్లు వచ్చినది" అన్నాడు.

పి గోపాలరెడ్డి, బెంగుళూరు.)

## బెలూన్

(రెండవ బహుమతి రు. 5)

మా క్లాస్ ఫ్రెండ్ శ్యామసుందరం పదహారేండ్ల క్రితం డాక్టరీ ఈ వూళ్లోనే ప్రాక్టీసు పెట్టింది. ఒకరోజు డాక్టరు శ్యామలనగరకు అయిదో నెల కడుపుతో వున్నామె తన భర్తతో కొడుకుతో వచ్చింది. ఆమెను అన్నీ పరీక్షలు చేసి బ్లడ్ ప్రెషర్ కూడా చూసింది. ప్రతి నెలా యిలా పరీక్ష చేయించుకోడం గర్భిణి స్త్రీలకు మంచిదని, విదేశాలలోని స్త్రీలు ఈ విషయంలో చాల జాగ్రత్త వహిస్తారని ఒక పెద్ద లెక్చర్ యిచ్చిందట తను. ఆమె అనంతరం బాగావిన్నాక కొన్ని నెలలు ప్రతినెలా వస్తూ వుండేవట. అట్లాగనే తోమ్మిదో నెలకూడా వచ్చిందట ఆమె మామూలు ప్రకారమే ఈసారికూడా తను బ్లడ్ ప్రెషర్ తీసుకుందట. అప్పుడు ఆమె ఆరేళ్ల కుర్రాడు ప్రక్కనే వుండి పెద్దగా ఏడ్వడం ప్రారంభించాడట శ్యామల వెంటనే బ్లడ్ ప్రెషర్ తీసుకోడం ఆపి—ఎందుకు ఏడుస్తున్నావని అడిగిందట ఆ కుర్రాడ్ని. "హూ—ప్రతినెలా మీరు గాలి కొట్టడం వలం చేస్తున్న మాట మా అమ్మకడుపు బెలూన్ లాగా పెద్దదవుతున్నది" అన్నాడట.

కె యస్. సుబ్రహ్మణ్యం

(హైదరాబాద్)

## "రిక్షా తమాషా"

(రెండవ బహుమతి రు. 5)

ఈ సంఘటన జరిగి మూడేళ్లవుతోంది. కాలేజీ సెలవులివ్వటంతో మా అక్కయ్యగారి ఊరు, వెళ్ళాను. అక్కడ ఒకరోజు బజారులో హోటలుకెళ్ళి తిని వచ్చాను. కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది. ఇంటికి నడచి వెళ్ళే పరిస్థితిలో లేను. వెంటనే నా కళ్ళు హోటలు ముందున్న ఒక రిక్షామీద పడ్డాయి నా వాలకము చూసి అనుకుంటాను. రిక్షా వాడు బండి కావాలా బాబు అన్నాడు. భవనమందిరందగ్గర మా అక్కయ్యగారింటికి ఎంత తీసుకుంటావని అడుగగా వాడొక్కసారే 'అర్ధరూపాయి బాబు' అన్నాడు. అప్పుడు ఎక్కిపోయినా "మాదీపురేగా వచ్చాయి, పావలాకంటే ఎక్కువివ్వను" అన్నాను నేను అంతదూరము పావలాకివ్వనని తీసుకుపోలేదు. బోణీబేరం అవటం వల్ల పావలా కొప్పుకున్నాను. ఎక్కండి బాబు అన్నాడు. చాల చివరగ రిక్షావాడిని సంపాదించిన నా తెలివితేటలకు నేనే మురిసిపోతూ రిక్షా ఎక్కి కూర్చున్నాను. బాబ్బాబు పిలుపు కాలిపోతోంది. కిరాయిడబ్బులు కొంత ఇప్పించండి. ఇప్పుడే టీ తాగి ఒక్కనిముషంలో వచ్చేస్తానని డబ్బులు తీసుకొని హోటలులోనికి వెళ్ళాడు. నేను నా చేతిలోనున్న పేపరు చదవడంలో మునిగిపోయాను. పేపరు చదివి, చదివి విసుగెత్తింది గాని రిక్షావాడింతులేడు. అప్పుడే, 'రిక్షా ఎక్కడికి తీసుకొనిపొమ్మంటారు బాబు.' అన్న రిక్షావాడి మాటవిని తలపైకెత్తాను. ఇంకేముంది ఇందాక డబ్బులు తీసుకొని పోయినవాడు రిక్షావాడుకాడు. ఇద్దరిలో ఆ రిక్షా యజమాని తెల్లబోయి చూస్తూ ఈ రిక్షా నీదెందుకయింది అని ప్రశ్నించాను. నాదేబాబు అని లైసెన్సు తీసి చూపించాడు. నా తల తిరుగుడు ఇంకా ఎక్కువయ్యి చేసేదిమీ లేక ఆరిక్షాలోనే ఇంటికెళ్ళి వాడికి డబ్బులిచ్చి పంపేశాను.

ఎం. రాజారామమోహనరాయి

(ఏలూరు)

## విశ్వామిత్రుడు

(రెండవ బహుమతి రు. 5)

అది నేను ఫస్టుఫారం చదివే రోజులు. ఒకదినం బడికి వెళ్లలేదు. ఆ మర్నాడు వెళ్ళాను. ఆ వేళ మొదటిపీరియడ్ ఇంగ్లీషు. ఇంగ్లీషు మాష్టారంటే మాష్టర్లు మాష్టర్లు కే హడలు, ఇక మాకు మాత్రం భయం లేదని నే నిలా చెప్పేదా! కాసుకు రాగానే అటెండెన్సు వేయడం మొదలెట్టారు. నా పేరువద్దకొచ్చి ఆగి "నిన్నెందుకు బడికి లేదురా" అన్నారు. (నే నంతకుముందు ఈ విధమైన ఈ ప్రశ్న వేస్తారని, నేను సమాధానము చెప్పవలసొస్తుందని అనుకోనందువల్ల ఏదో ఒకటి నిర్ణయించుకొని వుండేవాణ్ణి నేమో) నా నోట్లోంచి మాటరాలేదు ఏం చెప్పకుండా గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాను. "ఏరా" అన్నారు మళ్ళీ అప్రయత్నంగా "నా కడుపులో నలకొంచెం నొప్పిగా ఉండింది సార్" అన్నాను. అంతే. క్లాసులో నవ్వుల నినాదం ఏకమైనా మాష్టారొక్కటు తెలియనే లేదు.

కె. వి. రమణయ్యనాయుడు,

(నెల్లూరు.)

---

అనుకున్నారు. అంతటి నిద్రలోను వాడు నవ్వాగిందికాదు అన్నయ్యకూడ హాలులోకి వచ్చారు కోపంగా

"ఎవరదన్నయ్యకి బావా!" అంటున్నాడు

"మీ సలిలికే నా యే...వంట్లో బాగుండ లేదని నా నుంచి తింటైరిచ్చావుగా" అంటున్నారాయన.

"సిలిపి తనానికి నువ్వు రాలేదని యిచ్చి వుంటుంది." అని సరిగ్గా అందింది అమ్మ

"తన పేరుతో యిచ్చివుంటే అనుమానించే వాడినే కానీ మీ నాన్నగారి పేరుతో వుంది. అక్కడికీ తటపటాయించాను. వాళ్ళు వింటేగా ...తరిమి పంపారు .. ఇంతకీ ... ఎక్కడుందదీ" అన్నారాయన.

.. లో పలకిస్తారని దొంగనిద్ర నటించాను.

"కాదు బావా! నువ్వు వంద్ర పుల్ ఫూల్" అన్న మాట అని పిచ్చిమాట ప్రయోగించాడు అన్నయ్య.

"అవేం మాటలురా! "అమ్మ గదిమింది

"దానికేం గాని.. వివరాలు సవిస్తరంగా చెబితే, కాస్సేపు పనుకుందాం ..." అన్నారు నాన్నగారు ఒదిన నన్ను బలవంతాన లేపి లాక్కొచ్చి వాళ్ళముందర కూర్చోబెట్టిందితమన్నీ చూస్తేనవ్వొస్తుంది. జాలేసింది. నేనంటే ఎంత అభిమానం...నిజమా!

"మరి ప్రొద్దున్న నన్ను ఫూల్ చేశావుగా .. ఇప్పుడు అయిందా" అన్నాను కొంటెగా చూస్తూ.

"మాట్లాడకుండా ఫూల్స్ యిద్దరూ వెళ్ళి పడుకోండి, రేపు మాట్లాడదాం మిగతా సంగతి." అని ఆదేశించారు అన్నయ్య.

"యస్ ... ఫూల్ వను.." తోయ్య బోయారాయన

"యూ...టూ..." అన్నాను చేయి కలుపుతూ. అందరూ పకాలున నవ్వుతుని ఎవరి గదుల్లోకి వాళ్ళం వెళ్ళిపోయాం. ★